నిర్వాసితులు ఆందోళన చెందొద్దు

- రెండు నెలల్లో అంగన్‌వాడీ, పాఠశాల ఏర్పాటు
- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్
- నిర్వాసితులకు అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

చిన్నోనిపల్లి ముంపు గ్రామంలో పర్యటిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే బండ్ల

గట్టు, సెప్టెంబర్ 11 : చిన్నోనిపల్లిలో పునరావాస కేంద్రంలో అవసరమయ్యే అన్ని వసతులు కల్పిస్తామని కలెక్టర్ సంతోష్ స్పష్టం చేశారు. చిన్నోనిపల్లి ముంపు గ్రామంతోపాటు పునరావాస కేంద్రాన్ని ఆయన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ తిరుగజులాల ద్వారా ముంపునకు గురైన చిన్నోనిపల్లిలోని ఇండ్లను పరిశీలించి నిర్వాసితులతో మాట్లాడారు. అనంతరం పునరావాస కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులు ముంపు గ్రామాన్ని వీడి పునరావాస కేంద్రానికి చేరుకోవాలని కోరారు. ముంపునకు గురైన ఇండ్లకు సంబంధించి 250మందికి ఒక్కొక్కరికీ రూ.16,500 చొప్పున పరిహారాన్ని వారంరోజుల్లో పంపిణీ చేసేందుకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. రెండు నెలల్లో పునరావాస కేంద్రంలో అంగన్‌వాడీ, పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను రెండు రోజుల్లో పూర్తిచేసే విధంగా చర్యలు చేపడుతామని స్పష్టంచేశారు. పునరావాస కేంద్రంలో అందరికీ భోజన సదుపాయాలు కల్పించడం తోపాటు వైద్యశిబిరాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నోనిపల్లి గ్రామస్తుల త్యాగం మరువలేనిదన్నారు. గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల చిన్నోనిపల్లిలో పనులు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. నిర్వాసితులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, ఇరిగేషన్ ఈఈ రహీ మబ్దీన్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ భాస్కర్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రెడ్డి, తాసీల్దార్ సరితారాణి, ఎంపీడీవో చెన్నయ్య, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం..

ధరూరు, సెప్టెంబర్ 11 : ముంపు గ్రామాల ప్రజల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగర్ దొడ్డి ముంపు గ్రామాన్ని కలెక్టర్ సంతోష్ , పాగుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డితో కలిసి బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ముందుగా వారు గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే విద్యుత్, రోడ్లు, తాగునీటి సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే 250 మందికి పట్టాలు పంపిణీ చేశామని మిగతా వారికి కూడా త్వరలోనే షిప్పింగ్ చార్జీలు, పట్టాలు ఇవ్వడానికి అధికారులతో నివేదిక తీసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బషీర్, తాసీల్దార్ వెంకట్రేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

కులాంతర వివాహాలకు ప్రభుత్వం ప్రోత్సాహకం

గద్వాల,సెప్టెంబర్11: కులాంతర వివాహాలకు ప్రభుత్వం చేయూతనిస్తూ ప్రోత్సాహకాలు అందజేస్తుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కులాంతర వివాహం చేసుకున్న గట్టు మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన శిల్ప, రమేశ్, గద్వాల మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన కవిత, అజయ్ దంపతులకు ఒక్కొక్కరికీ ప్రభుత్వం తరపున మంజూరైన రూ.3.50లక్షల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు రామన్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్, విజయ్, రమేశ్ నాయుడు, నీలేశ్వర్‌రెడ్డి, ఆనంద్‌గౌడ్, రాముశెట్టి, వేణుగోపాల్, కుర్మన్న, వంశీ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

టీటీదొడ్డిలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అయిజ, సెప్టెంబర్ 11 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హెచ్ఎం, ఉపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం మండలంలోని టీటీదొడ్డి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, పాఠశాలల్లో మౌలిక వసతులు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీటీదొడ్డి పాఠశాలలో నీటి కొరత ఉందని, పాఠశాలకు మంజూరైన ఆర్వో ప్లాంటును త్వరితగతిన ఏర్పాటు చేసి నీటి కొరత తీర్చాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ..

మండలంలోని ఉత్తనూర్, టీటీదొడ్డి గ్రామాలకు చెందిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. అలాగే మండలంలోని భూంపురం గ్రామంలో గణనాథుడిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గణేశ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రెండేండ్లలో నియోజకర్గాన్ని అభివృద్ధి చేస్తా..

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెద్దమందడి, సెప్టెంబర్ 11 : రెండేండ్లలో నియోజకర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 22మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వానలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి వారికి రూ. 16,500 అందజేస్తుందని, ఇండ్లు దెబ్బతిన్న బాధితులు వారి వివరాలను తాసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. రూ.36కోట్లతో పెద్దమందడి రోడ్డుకు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘుప్రసాద్, తాసీల్దార్ వెంకట్రేశ్వర్లు, ఎంపీడీవో సద్గుణ, కాంగ్రెస్ మండల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

పెబ్బేరు, సెప్టెంబర్ 11 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెబ్బేరు, శ్రీరంగాపురంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే, స్పోర్ట్స్ ఆథారిటీ చైర్మన్ శివ సౌరెడ్డితో కలిసి పెబ్బేరు హైస్కూల్లో క్రీడల పోటీలను ప్రారంభించి, జూరాల క్యాంపులో జరిగిన అంతర్జాతీయ పుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్య సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణా స్పోర్ట్స్ పాలసీని అనుసరించి రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస గౌడ్, జిల్లా పుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణకుమార్‌రెడ్డి, మండల నాయకులు అక్కి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం ప్రత్యేక రిజినల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 1, 2025 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకున్న యువతకు ఎన్నికల జాబితాలో ఓటరుగా నమోదు చేయాలన్నారు. అర్హులైన యువత నుంచి ఫారమ్ 6 తీసుకోవడానికి కళాశాలలకు వెళ్లి, పెళ్లైన జంటలను గుర్తించాలని సూచించారు. అదేవిధంగా మరణించిన వారిని ఓటరు జాబితా నుంచి తొలగించాలని, రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటర్ల నమోదుకు సహకరించేలా చూడాలన్నారు. అదేవిధంగా దివ్యాంగులను గుర్తించి మార్పింగ్ చేయాలని సూచించారు. కొత్త రేషన్ అప్లికేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని, కొత్తగా పోలింగ్ స్టేషన్ కావాలంటే సరైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు.

భూసేకరణలో విధి విధానాలు తప్పకుండా పాటించాలి

భూసేకరణ చేసేముందు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ విధి విధానాలను తప్పకుండా అనుసరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాలో భూసేకరణ చేసినప్పుడు రెవెన్యూ అధికారులకు ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా అనుసరించాల్సిన విధి విధానాలను తెలుసుకోవడానికి రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్‌తో అధికారులకు శిక్షణ ఇప్పించారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయని, టీఎన్‌టీడీఏ అవార్డు పాస్ చేసేటప్పుడు 2013, 2017 యాక్ట్‌తో పాటు ప్రభుత్వ ఉత్తర్వులు , మెమోలను తప్పకుండా అనుసరించాలని మనోహర్ వివరించారు. ప్రాజెక్టులతో పాటు రోడ్లు ఇతర అంశాలకు భూసేకరణ చేయాల్సి వస్తే విధి విధానాలు తప్పకుండా పాటించాలన్నారు. అనంతరం మనోహర్‌ను శాలువా జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ వెంకట్రేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, తాసీల్దార్లు ఉన్నారు.

వీవీ ప్యాట్ల తరలింపు

ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో భద్రపర్చిన వీవీ ప్యాట్‌లను ఈవీఎం గోదాంలోకి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపర్చినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్ రూమ్ నెంబర్ 33లో భద్రపర్చిన, శిక్షణ నిమిత్తం వాడిన ఈవీఎంలను వనపర్తి తాసీల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన శాశ్వత ఈవీఎం గోదాంలోకి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపర్చినట్లు తెలిపారు. అదేవిధంగా రిపేర్‌లో ఉన్న ఒక కంట్రోల్ రూమ్ యూనిట్, 9 వీవీప్యాట్‌లను మరమ్మతుల నిమిత్తం హైదరాబాద్‌లోని ఎలక్షన్ కమిషన్ కార్యాలయానికి పంపిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, ఆర్డీవో పద్మావతి, తాసీల్దార్ కిషన్, చాంద్‌పాషా, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కాంగ్రెస్ , బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీల ప్రతినిధులు వేణాచారి, కుమారస్వామి, సయ్యద్ జమిల్, పరమేశ్వరాచారి, శంకర్, ఇతర అధికారులు ఉన్నారు.

రుణమాఫీ మాకెందుకు కాలేదు..?

- వ్యవసాయ అధికారిని నిలదీసిన రైతులు
- మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలన్న ఆఫీసర్

రుణమాఫీ వర్తించకపోవడంతో వివరాల కోసం అమరచింత వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన రైతులు

అమరచింత, సెప్టెంబర్ 11 : రైతులు తీసుకున్న రూ.2 లక్షల్లోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్నా.. తమకు వర్తించలేదని పలువురు కర్షకులు ఆందోళన చెందుతున్నారు. మాఫీ ప్రకటించి రెండు నెలల సమయం అవుతున్నా.. తమకు ఇంకా కాలేదని రూ.లక్షలోపు ఉన్న వాళ్లు అమరచింతలోని యూనియన్ బ్యాంక్, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో బుధవారం పలువురు రైతులు అగ్రికల్చర్ ఆఫీస్‌కు వెళ్లి నిలదీశారు. రేషన్, ఆధార్ కార్డు అన్నీ సరిగ్గానే ఉన్నాయని, అయినా మాఫీ కాకపోవడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. అయితే మాఫీ వర్తించని రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఎందుకు కాలేదో వివరాలు తెలియజేస్తామని వ్యవసాయ అధికారి అరవింద్ సూచించారు. దీనికి రైతులు స్పందిస్తూ తాము ఇప్పటికే దరఖాస్తులు అందజేశామని, మళ్లీ రెండోసారి ఎందుకు ఇవ్వాలని అడగగా.. ఇచ్చిన దరఖాస్తులు ఎక్కడున్నాయో వెతికే ఓపిక తమకు లేదని.. వివరాలు కావాలంటే రెండోసారి దరఖాస్తు చేసుకోవాలన్నాడు. దీంతో ఇవే మితిప్పలురా బాబు.. అంటూ రైతులు చేసేది లేక అక్కడి నుంచి వెనుదిరిగారు.

గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 : గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్త్ చర్యలు చేపట్టామని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గణేశ్ నిమజ్జన శోభా యాత్ర వెళ్లే మార్గాలు మర్రికుంట, కొత్తబస్టాండ్, పాలి టెక్నిక్ కళాశాల, రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్, చింతల్ హనుమాన్, నిమజ్జనం జరిగే నల్ల చెరువు ప్రాంతాలను ఎస్పీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా భద్రతాపరమైన అన్ని చర్యలు చేపట్టామని, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, గజ ఈతగాళ్లు, క్రేన్ అందుబాటులో ఉంచామని చెప్పారు. నిమజ్జనం సందర్భంగా డీజేలు , సౌండ్ సిస్టంలు, పటాకులు కాల్చడం వంటివి చేయరాదని సూచించారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించి ఆదర్శంగా నిలవాలన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని శారదానగర్ కాలనీ పానుగంటి వెంచర్స్‌లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ఎస్పీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులు డాక్టర్ పోచ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో ఎస్పీ పాల్గొని భక్తులకు అన్నం వడ్డించి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ డీఈ యూనిస్, సీఐ నాగ భూషణం, ఎస్సై జయన్న, అధికారులు, కౌన్సిలర్ పద్మ, పాత్రికేయులు ఓంకార్, అమరేందర్, ఎలక్షన్ జిల్లా అధ్యక్షుడు చీర్ల గోవర్ధన్ సాగర్, ఉన్నారు.

బాధిత కుటుంబానికి రూ.లక్షా16వేలు అందజేత

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11: అధిక రక్త పోటుతో మృతి చెందిన కాని స్టేబుల్ శ్రీనివాస్ కుటుంబానికి రూ.లక్షా16వేలను కుటుంబ సభ్యులకు బుధవారం ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశాఖ పరంగా బాధిత కుటుంబానికి రావాల్సిన అన్ని బెనిఫిట్లను అందజేస్తామన్నారు. అనంతరం శ్రీనివాస్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీఐ అప్పలనాయుడు, శ్రీనివాసులు, మూర్తి తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడిగా మారిన ఎస్పీ

విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఎస్పీ

జిల్లాకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయుడిగా వ్యవహరించారు. విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా ఉపాధ్యాయుడిగా వ్యవహరించి తెలుగు వర్ణమాలతోపాటు గణితంలోని పలు అంశాలను విద్యార్థులకు బోధించారు. అదేవిధంగా సైబర్ క్రైం, షీటీమ్ యొక్క ప్రత్యేకతలు, బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం ఉమాదేవి, షీటీమ్ ఎస్సై జయన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉపాధ్యాయుడిపై విచారణ

సమస్య ఎఫెక్ట్

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 11 : నమస్తే తెలంగాణ ప్రతికలో మంగళవారం వచ్చిన 'ఉపాధ్యాయుడి వికృత చేష్టాలు' అనే కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం ఎంఈవో సురేశ్, హెచ్ఎం శోభారాణి ధరూర్ మండలంలోని గార్లపాడు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుడిపై వచ్చిన ఆరోపణలపై ప్రాథమిక విచారణ చేశారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల నుంచి పూర్తి విషయాలను సేకరించిన నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిసింది. రెండు, మూడు రోజుల్లో ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని విద్యాశాఖ వర్గాలు పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కొత్త కోట, సెప్టెంబర్11 : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పట్టుకునే లోపు కొందరు పారిపోగా ఇద్దరు పట్టుబడిన ఘటన మండలంలోని అప్పరాల గ్రామ శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది. కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరి సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు దాడి చేయగా ఇద్దరు పట్టుబడ్డారు. వీరి నుంచి రూ.18,350నగదు, మూడు సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని, నగదును, సెల్ ఫోన్స్, బైక్‌ను కొత్త కోట పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

గోపాల్‌పేట, సెప్టెంబర్ 11 : తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన రేవల్లి మండలంలోని కొంకలపల్లిలో చోటు చేసుకున్నది. ఎస్సై రాము కథనం మేరకు..గ్రామానికి చెందిన వెంకటేశ్ దంపతులు మంగళవారం ఇంటికి తాళం వేసి నల్గొండ జిల్లా చారకొండకు దైవ దర్శనానికి వెళ్లారు. బుధవారం ఇంటి తలుపులు తెరిచి ఉండటం చూసిన స్థానికులు వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. గ్రామానికి చేరుకున్న వెంకటేశ్ దంపతులు ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువా పగులగొట్టి అందులో దాచుకున్న రూ.30వేల నగదు అపహరణకు గురైంది. దీనితో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలంలో చోరీ వివరాలు తెలుసుకున్న పోలీసులు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ఉండవెల్లి, సెప్టెంబర్ 11 : మండలంలోని బైరాపురం గ్రామంలోని పోలింగ్ బూత్‌లను ఎంపీడీవో తిరుపతన్న బుధవారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌లో ఓటరులకు కల్పించాల్సిన వసతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.

మౌలిక వసతులపై ప్రతిపాదనలు అందజేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమున్న మౌలిక వసతులపై ప్రతిపాదనలు ఇవ్వాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూపర్‌వైజర్లను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ భవనాల స్థితిగతులు, వాటికి తక్షణం కావాల్సిన మౌలిక సదుపాయాలపై ఒక్కో ప్రాజెక్టు వారీగా సమీక్షలు నిర్వహించారు. సొంత భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేవిధంగా చూడాలన్నారు. తాగునీటి కుళాయిలు, కిచెన్, ప్లాట్‌ఫాం, ప్రహరీ, ప్లోరింగ్ ఇతరత్రా మౌలిక అవసరాలపై నివేదికలు ఇవ్వాలని ఆయన సీడీపీవోలను సూచించారు. కార్యక్రమంలో సీడీపీవోలు , సూపర్ వైజర్లు తదితరులు ఉన్నారు.

పంచాయతీ ఎన్నికల పనులు పెండింగ్‌లో పెట్టొద్దు

- జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్

సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో శ్యాంసుందర్

గట్టు, సెప్టెంబర్ 11 : రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల పనులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో పెట్టవద్దని డీపీవో శ్యాంసుందర్ పంచాయతీ కార్యదర్శులకు స్పష్టంచేశారు. ఎంపీడీవో కార్యాలయంలోని పంచాయతీ కార్యదర్శులకు బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సంసిద్ధులుగా ఉండాలన్నారు. ఈనెల 13వ తేదీ శుక్రవారం ఓటర్ల జాబితా ప్రచురణ ఉన్నందున వార్డుల విభజనను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను కూడా పకడ్బందీగా చూసుకోవాలన్నారు. సమావేశానికి ఎంపీవో రవికుమార్ సూపరింటెండెంట్ రఘునందన్, పీఎస్‌లు హాజరయ్యారు.

నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్,సెప్టెంబర్ 11: గణేశ్ నిమజ్జనాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగించాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని బీచుపల్లి, నదిఅగ్రహారం తదితర ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదో రోజు నుంచే గణేశ్ నిమజ్జనాలు ప్రారంభమవుతాయని, అందుకని ఆయా ప్రాంతాల్లో భద్రతా చర్యలను పర్యవేక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు నాగేశ్వర్‌రెడ్డి, రవిబాబు, ఎస్సైలు శ్రీనివాస్, వెంకటేశ్ ఉన్నారు.

ప్రభుత్వమే నేరుగా సంక్షేమ పథకాలను అందజేయాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 11 : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దని, ప్రభుత్వమే నేరుగా కార్మికులకు సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని మదన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని, బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రమాద మరణానికి రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు , దహన సంస్కారాలు, ప్రసూతి వివాహ కానుకలకు రూ.లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, టౌన్ అధ్యక్షుడు బాలస్వామి, భాస్కర్, మన్నెంసాగర్, నర్సింహ, శ్రీనివాసులు, గొల్ల వెంకటయ్య, చీర్ల వెంకటేశం, రాజు, కృష్ణయ్య, రాములు, కృష్ణయ్య, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల, సెప్టెంబర్ 11: 14నుంచి 18 ఏండ్ల వయస్సుగల కిశోరబాలికలకు ఆరోగ్యం, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. కలెక్టరేట్‌లో సీడీపీవోలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వైద్యశాఖ, సఖిసెంటర్ సిబ్బందికి రెండురోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కిశోర బాలికలు సామాజిక పరంగా చాలా వెనుకబడి ఉన్నారని వారికి అవగాహన క